



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
అక్టోబరు 5, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


















# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
అక్టోబరు 5, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-



పాఠకులకు పాత్రికేయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రిపోర్టర్లకు దసర శుభాకాంక్షలు.



సెలవు

దసర సందర్భంగా గురువారం మన కార్యాలయానికి సెలవు. కావున శుక్రవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం


# అవార్డుల రేసులో దేశంలోనే రెండో స్థానంలో తెలంగాణ

**అవార్డుల రేసులో దేశంలోనే రెండో స్థానంలో తెలంగాణ రాష్ట్రం**

**అభివృద్ధి లేదంటూ బీజేపీ ప్రచారం**

**అవార్డులు వచ్చిన పట్టణాలకు రూ.2 కోట్ల చొప్పున నిధులు ఇస్తాం**

**మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వెల్లడి**



హైదరాబాద్, అక్టోబరు 4 : ఓ వైపు తెలంగాణకు అవార్డులు ఇస్తూనే మరోవైపు కేంద్రంలోని బీజేపీ నేతలు రాష్ట్రంలో అభివృద్ధి లేదంటూ విమర్శలు చేస్తున్నారని మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు ధ్వజమెత్తారు. అవార్డుల రేసులో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని స్పష్టంచేశారు. సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన (సాగి)లో దేశంలో 20 ఉత్తమ గ్రామాలను ప్రకటిస్తే 19 తెలంగాణ గ్రామాలే ఉన్నాయని కేంద్రమే చెప్తున్నదని.. వాళ్లే తెలంగాణలో పరిపాలన సరిగా లేదని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి అర్థరహిత విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు- 2022 సాధించిన పట్టణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కమిషనర్ల అభినందన కార్యక్రమం మంగళవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్ హెచ్ఆర్డీ)లో జరిగింది. అవార్డులు పొందిన జిల్లా అదనపు కలెక్టర్లు, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లను మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాలు పురోగతి సాధిస్తాయన్నారు. ప్రజలు పట్టణాలు తమవి అని భావించినప్పుడే అద్భుత అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. సీఎం కేసీఆర్ దూరదృష్టికితోడు కింది స్థాయిలో ఉన్న పారిశుద్ధ్య కార్మికుడి నుంచి ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వరకు అందరూ ఒకే విధానంతో పనిచేయడంతో అవార్డులు వచ్చాయని ప్రశంసించారు. ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో నర్సరీ ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గర్వంగా చెప్పవచ్చన్నారు. స్థానిక సంస్థలు మహిళలకు 50శాతం రిజర్వేషన్ వల్ల ఎంతో మంది అద్భుతమైన మహిళా నాయకులు పురపాలికలకు నాయకత్వం వహిస్తూ, బాగా పనిచేస్తున్నారని అభినందించారు. అవార్డులు సాధించిన ప్రతీ పట్టణ స్థానిక సంస్థకు రూ.2 కోట్ల చొప్పున అదనపు నిధులు కేటాయిస్తామని ప్రకటించారు.

**పురపాలికల్లో పది అంశాల కార్యక్రమం**

రాష్ట్రంలోని మున్సిపాలిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి పది అంశాల కార్యక్రమం చేపడుతున్నామని కేటీఆర్ తెలిపారు. వెజ్ అండ్ నాన్ వెజ్ మాడల్ మారెట్లు, వైకుంఠ ధామం, ఎఫ్ఎస్టీపీ, బయోమైనింగ్, మాస్టర్‌ప్లాన్, ఆధునిక ధోబీ ఘాట్, టీఎస్‌బీపాస్, మానవ వ్యర్థాల ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, గ్రీన్ బడ్జెట్ వంటి లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. పారిశుధ్యం సరిగ్గా అమలుచేస్తే అవార్డులు అవే వెతుక్కుంటూ వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎకడా పారిశుద్ధ్య కార్మికులకు రూ.12 వేలకు తకువ జీతం ఇవ్వద్దని అధికారులకు సూచించారు. జనాభాకు తగినట్టు మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. రాష్ట్రంలో 3,700 వార్డు ఆఫీసర్ల నియామకం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ప్రతి చుక్కా మురుగు నీటిని శుద్ధి చేయడానికి రూ.3864 కోట్లు కేటాయించామని, పనులు చురుగ్గా జరుగుతున్నాయని వెల్లడించారు. పురపాలక శాఖ గ్లామరస్ డిపార్ట్‌మెంట్ కాదని, ఎంత పనిచేసినా అభినందించే వారు ఉండరని.. కానీ ఒక్క రోజు పనిచేయకపోతే తిట్టే వారు మాత్రం ఉంటారని చెప్పారు. వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ సంఖ్యలో అవార్డులు వచ్చే విధంగా పని చేయాలని సూచించారు. కరీంనగర్, సిద్దిపేట లాంటి పట్టణాలకు కొద్దిలో అవార్డులు మిస్ అయ్యాయన్నారు. బైంసాలో ఎప్పుడూ మతకల్లోలాలు జరుగుతాయని ప్రచారం జరుగుతుందని.. కానీ, అక్కడ పచ్చదనం అద్భుతంగా ఉన్నదని ప్రశంసించారు. ఇంక్ వాష్ కార్యక్రమంలో ఎంపిక చేసిన 20 స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి వారి ఉత్పత్తులను పట్టణాల్లో ప్రదర్శించాలని, వారికి మొదటి కస్టమర్‌గా మనమే ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, శాఖ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సీడీఎంఏ ఎన్ సత్యనారాయణ, ఆస్కి ప్రొఫెసర్ శ్రీనివాసచారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

**జపాన్, సింగపూర్ అధ్యయనానికి..**

స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు సాధించిన 19 పురపాలికలకు రెండు కోట్ల చొప్పున అదనపు నిధులను ప్రోత్సాహకంగా అందిస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఈ నిధులను పారిశుద్ధ్య నిర్వహణ కోసం వినియోగించాలని సూచించారు. తెలంగాణలోని పట్టణాలు, గ్రామాల్లో ఎంతో మార్పు వచ్చిందని.. ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉన్నదన్నారు. అవార్డులు సాధించిన 19 పట్టణ స్థానిక సంస్థలకు చెందిన చైర్‌పర్సన్లు, కమిషనర్లు, అడిషనల్ కలెక్టర్లను స్టడీ టూర్‌కు పంపించి, మరిన్ని ఉత్తమ పద్ధతులపైన అధ్యయనం చేసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. వీరిలో ఉత్సాహంగా ఉన్న పదిమందిని ఎంపిక చేసి జపాన్, సింగపూర్ దేశాలకు అధ్యయనానికి పంపిస్తామని ప్రకటించారు.

# రైతుల ఆందోళనను అణచివేసే కుట్ర


## యూపీ సర్కారుపై రైతు నేత టికాయిత్ మండిపాటు



పిలిభిత్, అక్టోబర్ 4: రైతుల ఆందోళనను అణచివేసేందుకు యోగి సర్కారు కుట్రచేస్తున్నదని భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) నేత రాకేశ్ టికాయిత్ మండిపడ్డారు. ట్రాక్టర్ ట్రాలీ ప్రయాణాలను యూపీ సర్కారు నిషేధించడాన్ని ఆయన ఖండించారు. మంగళవారం ఆయనిక్కడ విలేకరులతో మాట్లాడారు. రైతులంతా ఎక్కువగా ట్రాక్టర్లలోనే ప్రయాణిస్తారని, ఇది తెలిసే ఉద్యమంలో అన్నదాతలు పాల్గొనకుండా అడ్డుకునేందుకు రాష్ట్ర సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ విషయంపై యోగి సర్కారుకు లేఖ రాయనున్నట్టు టికాయిత్ తెలిపారు. ఈ నెల ఒకటో తేదీన కాన్పూర్‌లోని కొలనులో ఓ ట్రాక్టర్ ట్రాలీపడగా, 26 మంది మృతిచెందారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రజలు భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ట్రాక్టర్ ట్రాలీల్లో ప్రయాణాన్ని నిషేధించారు.

# కశ్మీర్‌లో పహాడీలకు రిజర్వేషన్లు

## బకర్వాల్, గుజ్జర్లకూ కోటా: అమిత్ షా



రాజౌరి/శ్రీనగర్, అక్టోబర్ 4: జమ్ముకశ్మీర్‌లోని గుజ్జర్లు, బకర్వాల్, పహాడీలకు రిజర్వేషన్లు కల్పించనున్నట్టు కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. కశ్మీర్ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం ఓ సభలో మాట్లాడుతూ 'ఈ మూడు సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని జస్టిస్ శర్మ కమిషన్ సూచించింది. దీనిపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నాం. చర్చలు ముగిశాక రిజర్వేషన్లు కల్పిస్తాం' అని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎస్టీ కోటా కింద గుజర్లు, బకర్వాల్‌లు రిజర్వేషన్లు పొందుతున్నారు. పహాడీలకు కూడా 4శాతం రిజర్వేషన్ ఉన్నది. దీంతో రిజర్వేషన్ల విషయంలో పహాడీలతో గుజర్లు, బకర్వాల్‌లకు తరుచుగా గొడవలు జరిగేవి. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం జస్టిస్ శర్మ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అధ్యయనం చేసిన కమిషన్ ఈ మూడు సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు (ఎస్టీ కోటా కింద) కల్పించాలని సూచించింది. దీనిపై ప్రభుత్వం న్యాయనిపుణులతో చర్చిస్తున్నది.


**అడుగడుగునా ఆంక్షలు**

అమిత్ షా పర్యటన నేపథ్యంలో మంగళవారం జమ్ము, రాజౌరి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. కొందరు నేతలను గృహనిర్బధంలో ఉంచారు. బారాముల్లా, బుద్గాం మధ్య రైళ్ల రాకపోకలను బుధవారం వరకు నిలిపివేయనున్నట్టు అధికారులు చెప్పారు. భద్రతా కారణాల వల్లే రాకపోకలను నిలిపివేస్తున్నట్టు తెలిపారు. అమిత్ షా పర్యటన ముగిసేవరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని వెల్లడించారు.



# శ్రీశైలానికి పెరుగుతున్న వరద

ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహంతో శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతున్నది. మంగళవారం ఉదయం నుండి డ్యాం ఐదు గేట్ 10 అడుగుల మేర తెరిచి దిగువన నాగార్జున సాగర్‌కు నీరు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 37,936, సుంకేశుల నుండి 33,656 క్యుసెక్కుల నీరు విడుదలైంది. మంగళవారం సాయంత్రం వరకు రిజర్వాయర్‌కు 2,05,624 క్యుసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా నమోదైంది. ఈ నేపథ్యంలో అదే విధంగా ఐదో గేట్ వద్ద 1,39,915, కుడిగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 30,839 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 35,315 క్యూసెక్కుల వరద నీటిని దిగువన ఉన్న సాగర్ రిజర్వాయర్‌కు విడుదల చేశారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, నీటి నిల్వలు 215 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 884.80అడుగుల 214.60 టీఎంసీలుగా ఉన్నాయి.



# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..దర్శనానికి 10 గంటల సమయం

తిరుమల : శ్రీ సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరుగుతుంది. స్వామివారిని దర్శించుకునేందుకు 25 కంపార్టుమెంట్లలో భక్తులు వేచియుండగా వీరికి 10 గంటల్లో దర్శనం కలుగుతుం దని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న రికార్డుస్థాయిలో 82,815 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 27, 147 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.05 కోట్లు వచ్చిందని తెలిపారు. మహతి కళాక్షేత్రం లో నిర్వహించిన చైతన్య బ్రదర్స్ గాత్ర సంగీతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తిరుపతి లోని అన్నమాచార్య కళామందిరంలో ఎస్వీ సంగీత, నృత్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి వాద్య సంగీత కార్యక్రమం నిర్వహించారు. రామచంద్ర పుష్కరిణిలో తిరుపతికి చెందిన బి. కేశవి బృందం నృత్య కార్యక్రమం ఆకట్టుకుంది.

# దసరా బతుకమ్మ సందర్భంగా బహుమతులు అందజేసిన ఎంపిటిసి నాలాపురం వందన శ్రీనివాస్‌రెడ్డి

## ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల్ రంగారెడ్డి జిల్లా చుక్కాపూర్ గ్రామపంచాయతీ లోని నిన్న రాత్రి జరిగిన సద్దల బతుకమ్మ ఉత్సవాలు ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి చుక్కాపూర్ ఎంపీటీసీ నాలాపురం వందన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మహిళాలు రకరకాల బతుకమ్మలతో రావడం జరిగింది అన్ని రకాల పూలతో అలంకరించిన బతుకమ్మను గుర్తించి బహుమతులను ప్రకటించడం జరిగింది 1వ బహుమతి 5016 రూపాయలు 2వ బహుమతి 3016 రూపాయలు 3వ బహుమతి 2016రూపాయలు అందించారు తదుపరి బతుకమ్మ లు తెచ్చిన వారికి కామన్ గిఫ్ట్ లు అందజేశారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ దాసరి కిష్టమ్మ పిఎసిఎస్ డైరెక్టర్ మామిళ్ళపల్లి వెంకట్ రెడ్డి, రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి, వార్డ్ నెంబర్ లు శ్రీను, భీష్మ, మల్లేష్, నరసింహ, వెంకటేష్, బుజ్జయ్య టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్, ఉపాధ్యక్షుడు కాలూరి మల్లేష్, మాజీ ఎంపిటిసి యాదయ్య నాయకులు శ్రీధర్ రెడ్డి, రంగారెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పర్వత్ రెడ్డి, ఇటికాల జంగారెడ్డి, కల్లు రాజేశ్వర్ రెడ్డి, శివ, కృష్ణ ,వీరేష్, మల్లేష్, మహిళాలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

### ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రనికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోతుగంటి కుమార్ తలకొండపల్లి మాజీ వర్డ్ నెంబర్ పెరుమాండ్ల నర్సింహ కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో తలకొండపల్లి మాజీ జడ్పిటిసి రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పద్మ నర్సింహ మరియు అమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది పార్టీలో చేరిన నేతలకు కల్వకుర్తి శాసన సభ్యులు జైపాల్ యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వరుణ్, పరమేష్, కాళ్ల రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రతి ఇంటి ఆడపడుచులకి పేరుపేరునా దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే దుర్గ మాత ఆశీస్సులు నా ప్రజలపై ఉండాలని వారికి నేను ఎల్లవేళలా సేవ చేసుకుంటానన్ని గుజ్జుల మహేష్ కోరారు



## వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : వనపర్తిలో గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు గోరటి శ్రీనివాస్,పెద్ది రామకృష్ణ అదేవిధంగా గోలి మదు,వరికుప్పల రాజశేఖర్,చింటూ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రజల కష్టసుఖాలను తీరుస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం జిల్లెళ్ల గ్రామానికి చెందిన ఉప్పు వెంకటయ్యకు కాలేయనికి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు,గ్రామస్తులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో తక్షణమే 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీకాంత్ రెడ్డి,ఎముక రవి,మహేష్,శ్రీవారి,బీరయ్య, మల్లయ్య,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్,హసన్,షఫీ బాబా తదితరులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



ఉమ్మడి మహబూబ్నగర్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మరియు కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు రావణుడిపై సాధించిన విజయానికి గుర్తుగా ప్రజలు జరుపుకునే పర్వదినం దసరా పండగని ఎమ్మెల్సీ గుర్తుచేశారు. ఈ విజయా ఘట్టాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటు విజయదశమి జరుపుకుంటారని అన్నారు. దసరా పండుగ చేడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దేశప్రజలు జరుపుకోవడం తరతరాలనుంచి వస్తున్న ఆచారమన్నారు. ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలందరినీ చల్లగా చూస్తూ ప్రజలను ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షమైనా జీవితం గడపాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు

# ఆర్థికసాయం అందించిన జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జడ్పిటిసి దశరథ్ నాయక్

కర్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామం మద్దెలకుంటకు చెందిన, నూన్సవత్ చందీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది విషయం తెలుసుకున్న జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, బాధిత కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ కస్న నాయక్, మాజీ ఎంపీటీసీ ,వసంత టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, నాయకులు ధర్మ, వాచ్య, జమ్మల, భాస్కర్, మహేష్, హము, దసురు, సాయికుమార్, తదితరులు ఉన్నారు

## ఆర్థిక ఇబ్బందులు తెలుసుకొని అండగా నిలిచిన ఆసరాగా ఐక్యత ఫౌండేషన్



మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలంలోని అవురుపల్లి గ్రామానికి చెందిన కిన్నెర సాలయ్య గత వారం రోజుల నుండి కడుపు నొప్పి, కాలేయనికి సంబంధించిన నొప్పితో బాధపడుతున్న విషయం గ్రామస్తులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం గ్రామ సర్పంచ్ హరిమోహన్ తో కలిసి ఫౌండేషన్ సభ్యులు భాధితునికి అందజేశారు. కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ హరిమోహన్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గన్నోజు సత్యం, చంద్రశేఖర్ , రమేష్ గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ గుడిలో మహాత్ముడికి పూజలు క్షీరాభిషేకం నిర్వహించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చిట్యాల వార్త మిర్రర్: మహాత్ముడిని అవమానిస్తే యావత్ దేశాన్ని అవమానించినట్లేనని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గారు అన్నారు. కోల్ కతాలో దుర్గామాత మండపంలో మహిషాసురుడి స్థానంలో మహాత్మా గాంధీని పోలిన బొమ్మను పెట్టి అవమానించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని గాంధీ గుడిలో మహాత్ముడికి పూజలు నిర్వహించి క్షీరాభిషేకం నిర్వహించారు. గాంధీ జయంతి నాడే ఆ మహాత్ముడికి జరిగిన అవమానం జరగడం విచారకరమని అన్నారు. గాడ్సే శిష్యులే ఇంతటి హేయమైన చర్యలకు పాల్పడ్డారనడంలో సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. బిజెపి మత పార్టీలు మరియు వారి అనుబంధ సంఘాలు ఇలాంటి వారికి వత్తాసు పలకడం విడ్డూరమన్నారు. విశ్వ గురువుగా పేరు గాంచిన గాంధీ గారికి ఇంతటి ఘోర అవమానం జరగడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఎవరెన్ని కుట్రలు చేసిన ఆయన సేవలను ఈ దేశం ఎన్నటికీ మరవబోదని ఆయన తెలిపారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మండే సైదులు, నాయకులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చిట్యాల వార్తా మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. మంగళవారం అమ్మవారి రథోత్సవ కార్యక్రమాన్ని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముందు ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటాలు భాజా భజంత్రీల మధ్య పట్టణంలోని వీధులలో దుర్గా మాతను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆది మల్లయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, కౌన్సిలర్లు పందిరి గీత, సిలివేరు మౌనిక, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శీల సత్యనారాయణ, సభ్యులు గంజి వెంకటేశం బుద్ధ విమల పోకల అచ్చాలు, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్, కేంద్ర మంత్రి చేతుల మీదుగా అక్కినేని సేవాదీప్తి అవార్డు అందుకున్న సర్పంచ్ మనీష్ కుమార్

## అవార్డు తనపై మరింత బాధ్యత పెంచింది: మనిష్

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : యాదాద్రి- భువనగిరి జిల్లా సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షుడు, వడాయిగూడెం గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ మంగళవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అక్కినేని సేవాదీప్తి అవార్డు అందుకున్నారు. తేజస్వీని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గవర్నర్ దత్తాత్రేయ, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడారు. చిన్న వయసులోనే రాజకీయాల పట్ల ఆసక్తితో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొంది గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న మనీష్ ను అభినందించారు. కరోనా కష్ట కాలంలో గ్రామ ప్రజలకు విస్తృత సేవలు అందించి కరొనా వారియర్ అవార్డు, సినారె జీవిత సాఫల్య పురస్కారం, స్వర్గీయ ఘంటసాల అవార్డు, ఎన్టీఆర్ యువకిశోరం అవార్డు, గౌడ కంఠం పత్రిక పురస్కారం, వెండితెర అవార్డులు అందుకోవడం హర్షణీయమన్నారు. మనీష్ జీవితంలో ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని పేర్కొన్నారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్ కు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీష్ మాట్లాడుతూ అవార్డు రావడం సంతోషంగా ఉందని పై తనపై మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, మహేష్, మనోజ్ ,లక్ష్మణ్ పాల్గొన్నారు.





## తాజ్పూర్ గ్రామానికి విచ్చేసిన పైళ్ళ వనిత శేఖర్ రెడ్డినీ సన్మానించిన తాజ్పూర్ ఉపసర్పంచ్ ర్యాకల సంతోషి శ్రీనివాస్.

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి దేవి నవరాత్రులు బతుకమ్మ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన పైళ్ళ వనిత శేఖర్ రెడ్డి గ్రామ ప్రజలను ప్రజాప్రతినిధులను అందరితో కలిసి మాట్లాడారు గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ సంతోషి. పైళ్ళ వనిత శేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.



## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొట్టాల యువతకు క్రికెట్ పెట్టు: బిజెపి నాయకులు గంట యాదయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : మునుఉగొడు తాజా మాజీ MLA కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొట్టాల యువతకు క్రికెట్ కిట్ ను పంపించడం జరిగింది ..ఇట్టి క్రికెట్ కిట్ ను గంట యాదయ్య – కల్లెట్ల యాదయ్య అధ్వర్యంలో యువకులకు గ్రౌండు లో అందజేయటం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పోర్ట్స్ సభ్యులు రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ..ఈ కార్యక్రమంలో రవీందర్ ,అనిల్ ,కిరణ్ ,సాయి ,తిరుమలేశ్ ,అంజన్ ,అరుణ్ ,రవితేజ ,సునీల్ ,శివ తదితరులు పాల్గోన్నారు



## మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు

చిట్యాల వార్త మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని శ్రీరామ కాలనీ ఓం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి మహిళలు హాజరు కావడం జరిగింది అలాగే అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో అందరిని కందుల విందుపరిచింది ఈ కార్యక్రమం మలిగ కృష్ణ కాంత్ యూత్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి అమ్మవారిని నెలకొల్పడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కొండే శ్రీశైలం, నకిరేకంటి సాయికుమార్, నకిరేకంటి దయాకర్, కొండే శీను తదితరులు పాల్గొన్నారు



## అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల వార్త మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల లోనకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం చిట్యాల మున్సిపాలిటీ లోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన కనకదుర్గ మండపాలను ఆయన సందర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, విద్యార్థి విభాగం జిల్లా నాయకులు దేశపాక రాజేష్, నాయకులు కోల్లోజు శ్రీనివాస్, ఎర్పుల పరమేష్, కుక్కల మెహన్, కొసనం అశోక్, తాడూరి చంద్రం, కోతి క్రిష్ణ రెడ్డి, అమరోజు మదన్, అమరోజు నవీన్, జిట్ట శేఖర్, గుంజ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ దసరా సంబరాలు

అక్టోబర్ 4 వార్త మిర్రర్ న్యూస్ కడ్తాల్ : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలో కెనరా బ్యాంక్ కాలనీ. ప్రెసిడెంట్ అరుణ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అరుణ మాట్లాడుతూ. ప్రకృతిలో పూచిన పువ్వుల నే దేవతలగా కొలిచి. కొంగు బంగారం చేసుకున్న మహిళలు మన తెలంగాణలో తొమ్మిది రోజుల పండుగ దసరా సంబరాలు అందులో భాగంగానే బతుకమ్మ మహిళలు నృత్యాలతో ఆడి పాడి చివరికి గంగమ్మ వడికి బతుకమ్మని చేరుస్తారు ఈ కార్యక్రమాన్ని నా ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషకరమని అరుణ అన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమం అనంతరం వైయస్సార్ టీపీ కడ్తాల్ మండలం అధ్యక్షులు శేఖర్ నేత మహిళలకు కాలనీ వాసులకి బహుమతులు అందచేశారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అరుణ. శేఖర్ నేత గ్రామ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి. సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్త. జెడ్పిటిసి దశరథ్ నాయక్ జహంగీర్ అలీ లక్ష్మయ్య శ్రీను రాములు రామ్ రెడ్డి విష్ణు రాఘవేందర్ రమేష్ జంగయ్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## దుర్గ మాత ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేషన్ చైర్మన్ అమరావతి లక్ష్మీనారాయణ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సంఘం అధ్యక్షులు

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 3 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ దుర్గా దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.అనంతరం హెూమం,అభిషేకం,నిత్య పూజలు,సామూహిక సత్య నారాయణ వ్రతాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ చైర్మన్ అమరావది లక్ష్మినారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యక పూజలు చేసారు. అనంతరము వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆలయ ఫౌండర్ బిక్కుమండ్ల యాదయ్య, పాండయ్య,ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్,ప్రధాన కార్యదర్శి బిక్కుమండ్ల నర్సింహా,డాక్టర్ బిక్కుమండ్ల శ్రీనివాస్, గోపాల్,విష్ణు,మల్లేష్,కృష్ణ,రాజలింగం,అద్దం లక్ష్మయ్య,రాగిద్ది లక్ష్మి నారాయణ, విజయ్, గోపాల్, శ్యామసుందర్, అనుదీప్, రవి, ఆనంద్, సురేష్, మండెం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## దుర్గ మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి



వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 3 : తలకొండ పల్లి మండలం నవరాత్రులలో భాగంగా గట్టు ఇప్పలపల్లి,వెంకట్రావు పేట గ్రామలలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, లోక కళ్యాణార్థం హెూమం సైతం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించేలా అందరిని చల్లగా చూడాలని, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేయాలని అమ్మవారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,,తలకొండ పల్లి మండల తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రఘురాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,ఉప సర్పంచ్ రవి, గట్టు ఇప్పలపల్లి తెరాస గ్రామ అధ్యక్షులు ఎదుల రాజు వెంకట్రావు పేట్ గ్రామ అధ్యక్షుడు కల్యాంకర్ రాజు, ఉపాధ్యక్షుడు కనుగుల జంగయ్య,గ్రామ పెద్దలు వజ్రం సేట్, మండల కృష్ణయ్య, శరత్ చంద్రశర్మ,కామాల్ వెంకటయ్య, , కొత్తపల్లి వెంకటయ్య, ప్రశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,శ్యామ్ రెడ్డి,గాజుల వెంకట్ రెడ్డి,రాజవర్ధన్ రెడ్డి,అశోక్, లింగం యాదవ్, దిలీప్ రెడ్డి,సామల కుమార,, భాస్కర చారి,ప్రకాష్ గౌడ్, ఆదర్శ్,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పామనుగుల్ల జయమ్మ మృతదేహంపై ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పిస్తున్న సిపిఎం నాయకులు చెరుపల్లి సీతారాములు జూలకంటి రంగారెడ్డి



చిట్యాల వార్తా మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మండలం తాళ్లవెళ్ల గ్రామం చెందిన కష్టజీవుల పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన పామనుగుల్ల జయమ్మ (54) అకాల మరణం సిపిఎం పార్టీ కి తీరని లోటు అని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. చిట్యాల మండలం తాళ్ళవెల్లంల గ్రామంలో జయమ్మ పార్థివ దేవం పై ఎర్రజండా కప్పి, పూలమాల లు వేసి జోహార్లు అప్పగించారు .ఈ సందర్భంగా జరిగిన సంతాపసభ లో వారు మాట్లాడుతూ సిపిఎం మండల కమిటీ సభ్యురాలుగా,మహిళా సంఘం( ఐద్వా ) చిట్యాల మండల అధ్యక్షురాలు గా పని చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందారని కొనియాడారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం కోసం శాయశక్తులా కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా నల్లగొండ మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహ రెడ్డి,పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు యం డి జహంగీర్, తుమ్మల వీరారెడ్డి ,నారీ ఐలయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల,పాలడుగు నాగార్జున ,మేక అశోక రెడ్డి,జిల్లా నాయకులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య,బొజ్జ చినవెంకులు, మల్లం మహేష్ ,మండల కార్యదర్శి లు అరూరి శీను,చెర్కు పెద్దులు,బొద్దుపల్లి వెంకటేష్,వివిధ ప్రజా సంఘాల నాయకులు పాలడుగు ప్రభావతి,జిట్ట సరోజ,తుమ్మల పద్మ,నారబోయ్న శ్రీనివాస్ లు,కత్తుల లింగస్వామి,ఐతరాజు నర్సింహ,కల్లూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన విరేశం..

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు వీరేశం కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ లోకి మునుగోడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో కండువా కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు దొనూరి జైపాల్ రెడ్డి,సర్పంచ్ సూర్వి యాదయ్య,జిల్లా నాయకులు విరమల్ల వెంకటేష్ గౌడ్, మునుగోడు నియోజకవర్గం టిఆర్ఎస్ అధ్యక్షులు నలపరాజు రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు



## చారకొండ లో దళిత బందు యూనిట్ల పంపిణీ చేసిన. ఎంపీ. ఎమ్మెల్సీ. ఎమ్మెల్యే. రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ : కల్వకుర్తి నియోజకవర్గం చారగొండ మండలం కేంద్రంలో దళిత బంధు యూనిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మరియు నాగర్ కర్నూల్ ఎంపీ రాములు చారగొండ మండలంలో పలు గ్రామాలకు చెందిన దళిత బంధు లబ్దిదారులకు ట్రాక్టర్ లు, మరియు కార్స్, జేసిబి లు, హార్వేస్టర్లు పంపిణీ చేసిన వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మరియు నాగర్ కర్నూల్ ఎంపీ రాములు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మరియు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి నాగర్ కర్నూల్ ఎంపీ రాములు మాట్లాడుతూ దళితులను అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చారన్నారు. దళితులు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. దళిత బంధు పథకంతో లబ్దిదారులు తమ కాల్లపై నిలబడలే ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. స్వయం ఉపాధితో దళితులు ఎదగాలి దళితులు ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం.దళిత బంధు పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.తెలంగాణలో దళితులందరూ ఆర్థిక అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బంధు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. పజాప్రతినిధులు,అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పడకల్ గ్రామంలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 3 : తలకొండపల్లి మండల దేవునిపడకల్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు కుమ్మరి శంకర్, దేవునిపడకల్ ఉప సర్పంచ్ రాజమోని తిరుపతి హలయ అర్చకులు పరవస్తూ రామాచార్యులు, పడకల్ మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపీటీసీ కడమోని రవి విద్య కమిటీ చేర్మెన్ ఏ లక్ష్మయ్య, జంగయ్య రమేష్ స్వామి గౌడ్,ఆంజనేయులు.అధిక సంఖ్యలో గ్రామస్థులు మహిళలు పాల్గొని సంపూర్ణం చేశారు.



## కోమటిరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరికలు

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి 5వ వార్డులో కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బిజెపిలో 20 కుటుంబాలు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉబ్బు వెంకటయ్య, పోలోజు అనిల్ కుమార్, రావుల స్వామి, శామకూర యాదయ్య, అరిగే రమేష్, వీరస్వామి, బత్తుల లింగస్వామి గౌడ్, వెంకటేశం, పోలోజు మాధవాచారి, నూక శ్రీను, అయినాల అశోక్, బొలోమోని పెదకిష్ణ, కృష్ణ, శ్రీను, పెట్టగల నరసింహ, నూకల అశోక్, దగ్గుల అంజయ్య, యాదయ్య, శివ, చెరుకు శీను, వీరేశం, వర్కాల మల్లేష్, గుండ్ల బ్రహ్మయ్య, చిత్రాల లింగస్వామి, ఊదరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2022లో అవార్డులు పొందిన కోరుట్ల మున్సిపాలిటీని అభినందించిన కేటీఆర్

వార్త మీర్రర్ ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 4 : కోరుట్ల మున్సిపాలిటీకి నాలుగు కోట్ల నిధులు మంజూరు.స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో కేంద్ర ప్రభుత్వంచే అవార్డులు పొందిన మున్సిపాలిటీలను ఈరోజు MCHRD, హైదరాబాద్ లో పురపాలక శాఖ మాత్యులు కె.తారక రామారావు,అభినందన సభ ఏర్పాటు చేసినారు. ఇట్టి కార్యక్రమంలో 2 అవార్డులు పొందిన కోరుట్ల మున్సిపాలిటీని పురపాలక శాఖ మంత్రి కె టీ ఆర్, మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ ఐ ఏ ఎస్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ N. సత్యనారాయణ ఐఏఎస్ ప్రత్యేకంగా అభినందించినారు. అనంతరం అవార్డులు పొందిన ఒక్కొక్క మున్సిపాలిటీకి రెండు కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసినారు. కోరుట్ల మున్సిపాలిటీ 2 అవార్డులు పొందినందున రెండు కోట్ల చొప్పున 2 అవార్డ్ లకు మొత్తం నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దేశం మొత్తంలో ఎక్కువ అవార్డులు పొంది తెలంగాణ సత్తా చాటినందుకు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రివర్యులు కే. తారక రామారావు,మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ఐఏఎస్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ N. సత్యనారాయణ ఐ ఏ ఎస్, జగిత్యాల జిల్లా



అదనపు కలెక్టర్ J.అరుణ, చైర్ పర్సన్ అన్నం లావణ్య,కమిషనర్ ఎండీ అయాజ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ G.మహేష్ పాల్గొన్నారు

# కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పెద్దలు జువ్వాడి రత్నాకర్‌రావు 95 వ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన జువ్వాడి సోదరులు. కాంగ్రెస్ నాయలు



వార్త మీర్రర్ ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 4 : కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి రత్నాకర్ రావు కుమారులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు, హాజర్ అయి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు, మాట్లాడుతూ మాజీమంత్రి వర్యులు మా నాన్న గ్రామ సర్పంచ్ నుండి మంత్రి స్థాయి వరకు ప్రజల అండతో ప్రజల మధ్యలో వుంటూ ఆ స్థాయి వరకు వచ్చారని గుర్తు చేశారు. మంత్రిగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి పనులు చేశారు అని అన్నారు.కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల పట్టణంలో వెటర్నరీ కళాశాల. పాలిటెక్నిక్ కళాశాల.ఆసుపత్రి.పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇలా నియోజకవర్గ అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు.జువ్వాడి కృష్ణ రావు మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి జువ్వాడి రత్నాకర్ రావు అని అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల గురించి పోరాడి నాయకులు రత్నాకర్ రావు అన్నారు.అనంతరం మున్సిపల్ కార్మికులకు అన్నదాన కార్యక్రమంలో జువ్వాడి సోదరులు .కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు.నయీమ్ యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి. ఎస్సీ.సెల్ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు పసుల కృష్ణ ప్రసాద్. యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నరేష్. తదితరులు పాల్గొన్నారు

# అభాగ్యులకు అండగా...ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ అక్టోబర్ 04 వార్త మిర్రర్ : అభాగ్యులకు అండగా...ఆర్థిక భరోసా గా సీఎం సహాయ నిధి అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గానికి చెందిన 61మంది సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ. 23.65లక్షల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అన్ని అన్నారు.ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్భందువునిగ అదుకు ంటుంది అని ఆయన తెలిపారు మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్దిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎనో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినిమ్మెగపర్చుకొవాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,వైస్ చైర్మన్ రహత్ అలీ,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, లోకసాని తిరపతయ్య,ఎంపీపీ సలహాదారుడు బాణావత్ హన్మ నాయక్,ఏర్పుల గోవింద్ యాదవ్,నట్వ గిరిధర్,వాడిత్య దేవేందర్ వేముల రాజు,వంకునవత్ బిక్కు నాయక్,వింజమూరి రవి,బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య బాలు,కలిమ్,తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ 34వ జిల్లాగా ప్రకటించాలి

జిల్లా సాధన జేఏసీ డిమాండ్ మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో పెద్ద జిల్లాగా ఉన్న నల్గొండ ను రెండు జిల్లాలు గా ఏర్పాటు చేసి మిర్యాలగూడ ప్రాంతాన్ని కెసిఆర్ 34వ జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మాజీ శాసనసభ్యులు రేపాల శ్రీనివాసు ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద మిర్యాలగూడెం జిల్లాగా ప్రకటించాలని, 8 సంవత్సరాల కెసిఆర్ పాలనలో వాగ్దానాలు, వాస్తవాలు, వైఫల్యాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి జాడి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రేపాల శ్రీనివాసు మాట్లాడుతూ కొత్త జిల్లా ఏర్పాట్ల లలో చిన్న ప్రాంతాలను కూడా జిల్లాల గా ప్రకటించి ఆరు నియోజకవర్గాలు ఉన్న నల్గొండ జిల్లాను రెండు జిల్లాలుగా ప్రకటించవలసి ఉన్న మంత్రి ప్రాబల్యంతో మిర్యాలగూడ ను వేరే జిల్లాలో కలపటానికి ప్రయత్నించగా ఇక్కడి ప్రజలు ఉద్యమాలు చేస్తే తిరిగి నల్గొండ జిల్లాలో కొనసాగుతున్నారని అన్నారు. ఇప్పటివరకు ప్రజలలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటును కోరుకుంటున్నారని అందుకు స్థానిక శాసనసభ్యులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయి జిల్లా ఏర్పడడానికి చొరవ తీసుకోవాలని అన్నారు. జాడి రాజు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా జిల్లా సాధన కోసం కలిసికట్టుగా ఉద్యమించాలని అన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ కెసిఆర్ ఎన్ని సంవత్సరాల




పాలనలో వాగ్దానాలు భారీగా చేసి వాటి అమలులో వైఫల్యాలు చెబుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ బత్తుల లక్ష్మారెడ్డి, పీసీసీ డెలి గేట్ సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సభ్యులు గోపగాని మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్

దేవరకొండ అక్టోబర్ 04 వార్త మిర్రర్ ::: దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత దేవాలయంలో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్ దుర్గామాతను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు హనుమంతు వెంకటేష్ హనుమంతు సాయి చంద్రని, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత దేవాలయం మార్కండేయ స్వామి దేవాలయంలో అంచలంచలుగా అభివృద్ధి జరుగుతుందని కొండపై కొలువైన దుర్గామాత ప్రజలపై ఆశీస్సులు అందించాలని భగవంతుని కోరుకుంటున్నానని తెలిపారు. దినదిన అభివృద్ధి చెందుతున్న మార్కండేయ స్వామి దేవాలయం లో దుర్గామాత మహిమాన్వితమైనటువంటి దేవతగా కొలువై భక్తులకు కోరిన కోరికలను తీరుస్తున్న దేవతగా పేరు ప్రఖ్యాతలుగానించిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తున్నానని ఆయన తెలిపారు ఆయన



వెంట పున్న వెంకటేశ్వర్లు రాఘవాచారి యువ నాయకుడు హనుమంతు సాయి చంద్ర, గాజుల ఆంజనేయులు, తదితులున్నారు...

# శ్రీ దుర్గా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

హస్తినాపురం అక్టోబర్ 4 వార్త మిర్రర్ : హస్తినాపురం ఈరోజు వివిధ డివిజన్లోని శ్రీ దుర్గా దేవి నవరాత్రులను పురస్కరించుకుని ఈ రోజు ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి శ్రీ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో నీ శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారిని,నాగోలు డివిజన్ సాయి భవాని నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మండపంలో శ్రీ దుర్గా దేవి అమ్మవారిని మరియు హస్తినాపురం డివిజన్ భూపేష్ గుప్తా నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మండపంలో శ్రీ దుర్గా దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయా కార్యక్రమంలలో సంరెడ్డి భుజంగ రెడ్డి , పిన్నింటి పద్మా రెడ్డి, బూడిద యుగంధర్ రెడ్డి ,లగ్గోని లక్ష్మి నారాయణ గౌడ్ ,రామసాని కృష్ణా రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , ప్రశాంత్ , అరుణమ్మ, విజయ్ అగర్వాల్, సంజీవరావు, జానకిరామ్, కొత్తకొండ పురుషోత్తం, గుర్రం శ్రీనివాస్ రెడ్డి , పవన్, శ్రీను , వెంకట రెడ్డి , పాతూరి రాజేందర్ గౌడ్, అల్లి బాస్కర్ యాదవ్ ,రాజశేఖర్ , వెంకట్ , రాజు , విగ్నేష్, వంశీ, నారగోని శ్రీనివాస్ యాదవ్ , జాల శివ యాదవ్, గిర





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం తలకొండపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన కనక లక్ష్మమ్మ కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన( 32 వేల రూపాయలు చెక్కును అందజేసిన లిఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో తలకొండపల్లి మండల రైతు కమిటీ అధ్యక్షుడు పద్మ నరసింహ, మార్కెట్ డైరెక్టర్ నూకం శేఖర్, కల్లు రాజేశ్వర్ రెడ్డి, మల్లేష్ , సత్యం, సత్యనారాయణ, పోతుగంటి కుమార్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు



# దుర్గామాతను దర్శించుకున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ అక్టోబర్ 04 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని కన్యకపరమేశ్వరి దేవాలయంలోని దుర్గామాతను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ లు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు దుర్గామాత అనుగ్రహం పొందాలని వారు ఆకాంక్షించారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ఏర్పుల గోవింద్ యాదవ్,వాడిత్య దేవేందర్,వంకునవత్ బిక్కు, పొన్నబోయిన సైదులు,వేముల రాజు, లక్కవరం మల్లయ్య,జంగయ్య,వేంకటేశ్వర్లు,బోడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# చైతన్యపురిలో అమ్మవారిని దర్శించుకున్నతోట మహేష్ యాదవ్

హస్తినాపురం అక్టోబర్ 4 వార్త మిరన్ : హస్తినాపురం చైతన్యపురి డివిజన్ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొత్తపేట శ్రీ ప్రసన్న మహాకాళి దేవాలయం నందు 9వ రోజు మహా పూర్ణాహుతి కార్యక్రమానికి ఆలయ ట్రస్ట్ చైర్మన్ వజీర్ ప్రకాష్ గౌడ్ ఆహ్వానం మేరకు అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.



# రోడ్ మీద ఉన్న గుంటలకు మరమత్తులు చేయించిన శేపూరి రవీందర్

చిట్యాల వార్త మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో10,11,12 వార్డులలో రోడ్డు సమస్యలు పరిష్కరించి రోడ్లకు మరమ్మతులు చేయించిన మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ ఈ కార్యక్రమంలో చేకూరి మహేష్ జిట్ట ,నాగరాజు ,పిల్లి రవి ,బోడ అశోక్ , ఉదారి నవీన్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

# దేశ రాజకీయాలలో కేసీఆర్ ప్రవేశం నూతన శకానికి నాంది కాబోతుంది



హస్తినాపురం అక్టోబర్ 4 వార్త మిర్రర్ : హస్తినాపురం. కందుకూరు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతు భారతదేశానికి కేసీఆర్ నాయకత్వం ఎంతో అవసరమని,అప్పుడే తెలంగాణలోని సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలయ్యే వీలుంటుందని తరతరాలుగా దోపిడీకి గురవుతున్న తెలంగాణను ప్రత్యేక రాష్ట్రం చేయాలని 14 ఏండ్ల అవిశ్రాంత పోరాటం చేసిన యోధుడు సీఎం కేసీఆర్ అని చరిత్ర గతిని మలుపు తిప్పగల సామర్థ్యం గొప్ప రాజనీతిజ్ఞుడైన కేసీఆర్‌కే ఉన్నది. సమకాలీన సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన, విషయ పరిజ్ఞానం, హిందీ, ఆంగ్లం, ఉర్దూ, తెలుగు భాషలపై ఆయనకున్న పట్టు అసాధారణం. దేశమంతా అబ్బురపడేలా తెలంగాణలో పాలన అందిస్తున్న కేసీఆర్.. జాతీయ రాజకీయాల్లోకి వస్తే తమ జీవితాలు కూడా బాగుపడతాయని దేశ ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రాన్ని సాధించి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపి,తెలంగాణ అభివృద్ధి ఫలాలు అందరికీ దక్కేలా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని కప్పాటి పేర్కొన్నారు.



## మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో దుర్గాదేవిని దర్శించుకున్న భక్తులు

హయత్ నగర్ వార్త మిర్రర్ : హయత్ నగర్ శ్రీనివాస కాలనీలోని దేవి నవరాత్రుల 9వ రోజు మహిషాసురమర్దిని దేవి అలంకరణలో ఉన్న దుర్గాదేవి ని దర్శించుకోవడం శ్రీనివాస్ కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. . ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు సుఖసంతోషాలతో ఆయుఆరోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండేటట్లు చూడమని పూజారి ఆశీర్వదించారు ఓంకార వెయ్యి ఎనిమిది దీపాలతో అమ్మవారి మండపం ముందు అమ్మవారి భక్తులు ఏర్పాటు చేయడం భక్తులని సంతోషపరిచింది. ఈ కార్యక్రమంలో అమ్మవారి మాల ధారణ భక్తులు హరిలాల్. జైపాల్ రెడ్డి సూదుల అశోక్ వెంకట్ రెడ్డి పెద్దింటి నితిన్ రెడ్డి రాజు వెంకట్ శ్రీనివాస్ కాలనీ భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 26 మంది లబ్ధిదారులకు 13 లక్షల 38,000 రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపద సమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకము ఆపద్బాంధవుడు ఆదుకుంటుందని, ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన టిఆర్ఎస్ కార్యకర్త జానపాటి శ్రీనివాస్ భార్య కోటమ్మ కి రెండు లక్షల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, జడ్పీటీసీ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సైదులు, కొండూరు వీర కోటిరెడ్డి, దుర్గం పూడి నారాయణ రెడ్డి, సోము సైదిరెడ్డి, ఎండీ యూసుఫ్, ఖాదర్, సర్పంచులు బిక్షం, లలిత, బచ్చు లక్ష్మీదేవమ్మ, జగదీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు



## విజయదశమి ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

మిర్యాలగూడ వార్త మిర్రర్ దసరా పండుగ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో నల్గొండ రోడ్ లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ప్రతి సంవత్సరం విజయదశమి వేడుకలను పురాతన కాలం గా ఈ రహదారిపై ప్రజలంతా పాలపిట్ట దర్శనానంతరం ఈ ప్రాంతంలో ఉన్న జమ్మి చెట్టుకు శమీ పూజ జరుపుకొని శుభాకాంక్షలు తెలుపు కొనేవారు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొన్ని సంవత్సరాలుగా తిరు నగర్ భార్గవ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో శమీ పూజ తో పాటు నరకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, అనేక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను పట్టణ ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం సాయంత్రం ఆలయ ప్రాంగణం లోని ఏర్పాట్లను పర్యవేక్షించారు. మున్సిపల్ చైర్మన్ తో కౌన్సిలర్లు మా లగం రమేష్ , ఉదయ భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు సైదులు బాబు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

చౌటుప్పల్, వార్త మిర్రర్: తెలంగాణ చిహ్నంగా బతుకమ్మ పండుగను చౌటుప్పల్లో ఘనంగా నిర్వహించిన కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు వివిధ రకాల పూలతో అలంకరించి బతుకమ్మలు తయారు చేసుకొని పాటలతో ఆటలతో అంగరంగ వైభవంగాముస్తాబు చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నంగా ఉన్న బతుకమ్మను ఘనంగా నిర్వహించుకుంటున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,రమనగోని శంకర్,చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు రిక్కల సుధాకర్ రెడ్డి, బొబ్బిళ్ళ మురళి గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, బండమీది మల్లేశం, ఆలే చిరంజీవి, సందగళ్ల సతీష్, కామిశెట్టి భాస్కర్, పోలోజు వనజ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ శకం ప్రారంభం

**దేశ ప్రజల ముందు ఒక ప్రత్యామ్నాయ అజెండా లక్ష్యంగా**

**గిరిజనుల ఆరాధ్యదైవం అంబ భవాని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్**



దేవరకొండ అక్టోబర్ 04 వార్త మిర్రర్ : జాతీయ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ శకం ప్రారంభం అవుతుంది అని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలో గిరిజనుల ఆరాధ్యదైవం అంబ భవాని దేవాలయంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....జాతీయ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే దేశ ప్రగతి సాధ్యం అని ఆయన అన్నారు.ఎనమిదేండ్ల కేంద్రంలోని మోడీ సర్కార్ వైఫల్యాల సాక్షిగా.. నేడు భారత దేశం కేసీఆర్ గారి నాయకత్వాన్ని కోరుకుంటోంది అని ఆయన తెలిపారు.జాతీయ రాజకీయాల్లో గుణాత్మక మార్పుకోసం జాతీయ పార్టీ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.దేశ ప్రజల ముందు ఒక ప్రత్యామ్నాయ అజెండా లక్ష్యం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్, జడ్పీటీసీ కేతవత్ బాలు,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య,ముత్యాల సర్వయ్య, పీఏసీఏస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ అరేకంటి ముత్యాలమ్మరాములు,ఏర్పుల గోవింద్,పల్స వెంకటయ్య,రమావత్ మోహన్ కృష్ణ,వంకునవత్ బిక్కు నాయక్,మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు,కేతవత్ రవీందర్,కుంభం నరేష్,అంకల్,రాములు,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తుల్జా భవాని (అంబా భవాని) దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్



నేరేడుగోమ్ము అక్టోబర్ 04 వార్త మిర్రర్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ & ఏఐబీఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. మంగళవారం నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ తుల్జాభవాని(అంబా భవాని) దేవాలయం లో తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దశమి కి ముందు రోజు పునర్నవమి గిరిజనుల పెద్ద పండగ తుల్జ భవాని అమ్మవారు గిరిజనులు సుఖ సంతోషాలతో వారి పాడిపంటలు చల్లగా చూడాలని కోరుకుంటూ...దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చింది అని ఆయన అన్నారు.సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం టీఆర్ఎస్ సర్కారు కృషి చేస్తోందని అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఆలయాలకు పునర్వైభవం వచ్చిందన్నారు.రాష్ట్రంలోని దేవాలయాలు సీఎం కేసీఆర్ కృషితో ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి బావోజి కేతావత్ మోహన్ లాల్ నాయక్, జవహర్ లాల్ భక్తులు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని సన్మానించిన జువ్వడి నర్సింగ్రావు




వార్త మీర్రర్ ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 4 : కోరుట్ల పట్టణం లో బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డంవెంకటేష్ గౌడ్ ని సన్మానించి,శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నర్సింగ్రావు, ఈ సంధర్భంగా నర్సింగ్రావు,మాట్లాడుతూ.జిల్లాలో ఓ బి సి ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఓబిసి లను ఐక్యమత్యం చేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి జిల్లా లో కృషి చేయాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమల్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతిరుమల గంగాధర్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం ర్రాజం, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ ఎండీ నాయిమ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహిపల్ రెడ్డి, ఎస్. సి.సెల్ పట్టణ అధ్యక్షుడు కృష్ణప్రసాద్, మేకల నర్సయ్య, ఎండీ.హఫీజ్,బెజ్జరపు శ్రీనివాస్,అందే మారుతి,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఎల్.బి నగర్ పద్మశాలి దసరా మేళ పోస్టర్ ఆవిష్కరణ

హస్తినాపురం అక్టోబర్ 4 వార్త మిరన్ : పద్మశాలి సంఘం ఎల్.బి.నగర్ సర్కిల్ ఆధ్వర్యం లో,ఈ నెల 16 వ తేది ఆది వారం నాడు ఆటోనగర్ లోని లిహరిణి వనస్థలి (అనన్య ఎకో పార్కు)లో నిర్వహించ బడే, 20 వ పద్మశాలి దసరా మేళా కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం హరిణి వనస్థలి ఆవరణ లో జరిగినది. 2003 లో ప్రారంభం సుమారుగా 3 వేలకు పైగా మంది తో ప్రారంభం అయినప్పటి నుండి ప్రతి సంవత్సరం దసరా తర్వాత వచ్చే 2 వ ఆదివారం రోజున జరిగే దసరా మేళాఇప్పుడు 2022 లో సుమారుగా 10 వేల కు పైగా మంది కుల బంధువులు తో ఘనంగా జరుగుతుంది. రాష్ట్రం పద్మశాలి మేళా ఘనంగా జరిగే కార్యక్రమం పద్మశాలి కుల బందువులను ఒకే వేదిక లో కలిపే విషయం లో తెలంగాణ లో 1,2 స్థానం లలో ఈ పద్మశాలి ఎల్ బి నగర్ సర్కిల్ హైదరాబాద్ దసరా మేళా ఉంటుంది. ఈ కార్యక్రమంలో కుల బంధువులు అత్యధికముగా పాల్గొని దిగ్విజయం చేయాలనీ కోరుకుంటున్నాము. దసరా మేళా పోస్టర్ విడుదల కార్యక్రమం లో పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న గణేష్ నేత అధ్యక్షతన జరిగిన



కార్యక్రమానికి ముఖ్య అధితిగా అఖిల భారత పద్మశాలి సంఘము అధ్యక్షులు శ్రీ కందగట్ల స్వామి సంఘం మార్గదర్శక

# సైనికుడు పార్శపు వెంకటేష్కు ఘన స్వాగతం

**పార్శపు వెంకటేష్ ను సత్కరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సామ రంగారెడ్డి, దర్పల్లి రాజశేఖరరెడ్డి.. దారి పొడువున ఘన స్వాగతం**



ఎల్బీనగర్, వార్త మిర్రర్ : దేశంలోని బీఎస్ఎఫ్ లో 22 ఏళ్ళ పాటు సుధీర్ఘంగా సేవలందించి పదవి విరమణ పొంది మొదటిసారిగా తన స్వగ్రామమైన లింగోజిగూడకు విచ్చేసిన భారత సైనికుడు పార్శపు వెంకటేష్ కు ఘన స్వాగతం లభించింది. ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ కు చెందిన పార్శపు వెంకటేష్ 22 ఏళ్ల పాటు భారత బీఎస్ఎఫ్ లో ఎన్నో సేవలు అందించారు. బిఎస్ఎఫ్ లో పనిచేస్తూ పదవి విరమణ చేసిన ఆయన మొదటిసారిగా తన స్వగ్రామమైన లింగోజిగూడ ప్రాంతానికి విచ్చేశారు. ఈ సందర్భంగా సరూర్నగర్ మినీ ట్యాంక్ బండ్ పై పార్శపు వెంకటేష్ ను ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, అభిమానులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరిస్తూ ఘన స్వాగతం పలికారు. సైనికుడు పార్శపు వెంకటేష్ ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి సేవలు చేస్తున్న సైనికులను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. భారత సైనికుడికి దారి పొడువున ఘన స్వాగతం లభించింది. సరూర్నగర్ ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లన్నీ అధికార పార్టీ నాయకులకే

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ నాయక్**

రాజాపూర్ : వార్త మిర్రర్: రాజాపూర్ మండల కేంద్రంలో ఈరోజు సాయంత్రం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పైన తీవ్రంగా విమర్శలు చేశారు రాజాపూర్ మండలంలో డబుల్ బెడ్రూం ఇండ్లు చాలా నిర్మించినమని టిఆర్ఎస్ పార్టీ నాయకులు అంటున్నారు కదా! నిర్మించిన ఇండ్లల్లో చాలావరకు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కినయి అని పేదలకు ఇంతవరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవుఅని రాజాపూర్ మండలంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు చాలా వరకి శిథిలావస్థలోకి వెళ్లినవియని కొన్నిచోట్ల ఇంతవరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం కూడా చేయలేరు అని, రాజాపూర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సొంత గ్రామం కల్లేపల్లిలో ఇంతవరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం కూడా చేపటలేరు అని



తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ముందుగా ప్రతిపక్ష నాయకుల పైన విమర్శలు చేయడం కాదు ప్రజలను పట్టించుకోండి అభివృద్ధి చేయండి గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్టండి ఇంతవరకు కొన్ని తండాలలో రోడ్లు కూడా నిర్మించని స్థితిలో ప్రభుత్వము ఉందని ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## టిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

హుజూర్ నగర్ అక్టోబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మేళ్లచెరువు మండల కేంద్రం నుండి ఆటో యూనియన్ కార్మికులు సిఐటియు నుండి టిఆర్ఎస్ కేవి లో ఆజాద్ ఆటో కమిటీ నుండి దాదాపు 100 మంది ఆటో కార్మికులు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మంగళవారం శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది.నూతనంగా పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

### కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : శ్రీరాముడు రావణుడిపై సాధించిన విజయానికి గుర్తుగా ప్రజలు జరుపుకునే పర్వదినం దసరా పండగని గోళి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ఈ విజయ ఘట్టాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటు విజయదశమి జరుపుకుంటారని అన్నారు.దసరా పండుగ చేడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దేశప్రజలు జరుపుకోవడం తరతరాలనుంచి వస్తున్న ఆచారమన్నారు. ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూస్తూ ప్రజలను ఆశీర్వదించాలని గోలి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షమైనా జీవితం గడపాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి కోరారు



## దుర్గామాత విగ్రహల వద్ద పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్, అక్టోబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని మల్లన్న నగర్ రెండో వార్డు నందు మహిళా కమిటీ మరియు టీచర్స్ కాలని మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి శరవన్న రాత్రుల సందర్భంగా దుర్గామాత విగ్రహల వద్ద ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమలను ప్రారంభించినారు.



## రమావత్ శ్రీను నాయక్ ని పరామార్శించిన కేతావత్ బీల్యానాయక్

చందంపేట అక్టోబర్ 04 వార్త మిర్రర్ : దేవరకోండ నియోజకవర్గం చందంపేట మండల పరిదిలోగల మానావత్ తండా కు చేందిన రమావత్ శ్రీను తన యేక్క పోలంలో మందు పిచికారి చేస్తు కోంత అస్వస్థకు గురు కావడం తో హైదరాబాదు లోని నవిన ఆస్పిటల్ లో వైద్యం పోందుతుండగా విషయం తెలుసుకున్న బడుగుబలహీన వర్గాల ఆశజ్యోతి నిరంతరం ప్రజల సంక్షేమంను కోరుకునే జననేతా కేతావత్ బీల్యానాయక్ శ్రీను నాయక్ ని పరామార్శించి వారి యోగక్షేమాలు అడిగి తేలుసుకున్నారు ఆస్పిటల్ వారితో మాట్లాడి మేరుగైన వైద్యం అదించాలని కోరారు అలాగే వారి కుటుంబ సభ్యులతో మాట్టాడి వారికి బరోస కల్పంచారు.నాకు పండుగల కంటే ప్రజలే ముఖ్యం అని పదవులు వున్న లేకున్న ప్రజల పక్షాన అండగా వుంటానని తేలియజేశారు. వారితో ఆస్పత్రి యాజమాన్యం రాజవర్దన్ రేడ్డి,మోతిరాం,జివన్ నాయక్,రాజు ,జైపాల్ నాయక్ తదితరులు పాల్గోన్నారు...

## గిరిజనులకు అండగా టిఆర్ఎస్ పార్టీ



చందంపేట అక్టోబర్ 04 వార్త మిర్రర్ : పాత కంబాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బండమీదితండా వాసి ఎలుగుబంటి దాడి కి గురైన రమావత్ మక్కాకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి వర్యులు శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి నల్గొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శాసనసభ్యులు రామవత్ రవీంద్ర కుమార్ చందంపేట మాజీ ఎంపీపీ ఏడుపుల గోవింద్ యాదవ్ సహకారంతో వారిని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వారికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వం భరిస్తుందని వ్యక్తం చేశారు వీరికి తండావాసులు అభినందనలు తెలియజేశారు...

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి





### రాష్ట్ర బిజెపి నేత కొలన్ శంకర్ రెడ్డి

రంగారెడ్డి, వార్త మిర్రర్ : మాహేశ్వరం అసెంబ్లీ సరూర్ నగర్ డివిజన్ లో నెలకొల్పిన పలు దుర్గా మాత మండపాలను బిజెపి మాహేశ్వరం అసెంబ్లీ రాష్ట్ర నేత, మాజీ సింగల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి అమ్మ వారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, పూజారుల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా బిజెపి నేత శంకర్ రెడ్డి మాట్లాడుతూ...అమ్మవారి దీవెనలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించడం తెలిపారు.. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి, ప్రజల కష్టాలను దూరం చేస్తుందని కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఇప్పుడు టిఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం బిజెపి నేనని భావిస్తున్నారని అన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

### విజయాలనందించే విజయ దశమిని స్వాగతిస్తూ ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నాం : శానంపూడి సైదిరెడ్డి



హుజూర్ నగర్, అక్టోబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్ర పండుగ బతుకమ్మ ఆఖరి రోజు 'సద్దుల బతుకమ్మ' సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగాచింతలపాలెం మండలంలోని క్రిష్టపురం చింత్రియాల,కొత్తూరు, తమ్మవరం మేళ్లచెరువు పట్టణ కేంద్రంలో హుజూర్ నగర్, 8వ వార్డ్,6వ వార్డ్ నందుగరిడేపల్లి మండలంలో కొత్తగూడెం,రంగాపురం,వెలిందండ లలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నిండిన చెరువులు, పచ్చని పంట పొలాల పక్కన ప్రకృతితో మమేకమై, తొమ్మిది రోజుల పాటు సాగిన ఆడబిడ్డల ఆటా పాటలతో, పల్లెలు పట్టణాలు ప్రత్యేక సాంస్కృతిక వాతావరణాన్ని సంతరించుకున్నాయని . విజయాలనందించే విజయ దశమిని స్వాగతిస్తూ ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్ని విజయవంతమయ్యాయని తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలతెలిపారు.నియోజకవర్గం సుభిక్షంగా వర్ధిల్లేలా, ప్రజలంతా సుఖ శాంతులతో జీవించేలా దీవించాలని మరోసారి అమ్మవారిని శానంపూడి సైదిరెడ్డి ప్రార్థించారు.తెలంగాణలోని ప్రతి ఇంటికి ఓ తండ్రిలా పెద్దన్నలా సీఎం కెసిఆర్ చీరలు, సారెలతో పండుగలను గొప్పగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. సద్దుల బతుకమ్మను ఇంటిల్లిపాది సంతోషంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని మరో సారి మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మహిళలకు బహుమతులను అందజేయడం జరిగింది అనంతరం బతుకమ్మ పాటలకు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే కోలాటం ఆడారు

## ఆర్థిక సహాయం అందించిన కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రానికి చెందిన తండా అంజయ్య గౌడ్ అనారోగ్యంతో ప్రగ్మ ఆస్పత్రి వనస్థలిపురంలో చికిత్స పొందుతున్నారని.విషయం తెలుసుకొని మునుగొడు తాజా మాజీ ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే స్పందించి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 50వేల రూపాయల చెక్కును ఉప్పల లింగస్వామి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ద్వారా మెరుగైన చికిత్స కోసం ప్రసిద్ధి హాస్పిటల్ సహారా రోడ్డు తరలించి చికిత్స పూర్తి ఖర్చులు బరిస్తామని రాజ్ గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు అని తెలిపారు

## ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రఘు అన్న బతుకమ్మ కానుకలు

### అంబేద్కర్ కాలని ఎస్సీ కాలనీ వాసులకు అన్నదాన కార్యక్రమాలకు ఓజో ఫౌండేషన్ ద్వారా 25000/- ఆర్థిక సాయం

### హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

### ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు



హుజూర్ నగర్ అక్టోబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ కాలనీ (బైపాస్) మరియు ఎస్సీ కాలనీలలో (బాబు హాస్పిటల్) దగ్గర ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మ వారి పూజా కార్యక్రమాలలో ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అంబేద్కర్ కాలనీ నందు యాగానికి పూజలు నిర్వహించి యాగ ప్రజ్వలన చేశారు. పూజారులు పూజలు నిర్వహించి సేవా కార్యక్రమాలలో నియోజకవర్గంలోనే తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రఘన్న ఎమ్మెల్యేగా వర్ధిల్లాలని రఘును ఆశీర్వదించారు. చుట్టుపక్కల మహిళలు రఘన్న జపంతో అంబేద్కర్ కాలనీ మారు మూగిపోయింది. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు నియోజకవర్గంలోని ప్రతి అక్కా చెల్లెళ్లకు రఘున్న బతుకమ్మ కానుకలు అందజేస్తున్నామని దాదాపుగా పదివేల మంది మహిళలు రఘు అన్న బతుకమ్మ కానుకలను అందుకునే విధంగా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం పలు గ్రామాల బతుకమ్మ కమిటీలకు రఘున్న కానుకలు అందజేస్తూ ప్రతి గడపకు రఘున్న కానుకలు అందడమే ఓజో ఫౌండేషన్ లక్ష్యమని పిలుపునిచ్చారు. అత్తగారింటి నుంచి అమ్మవారి ఇంటికి వచ్చే సొంత గ్రామ అక్కాచెల్లెళ్లకు కూడా అందే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు.కొద్దిసేపు మహిళలతో ముచ్చటించి రాబోయే ఎన్నికల్లో మీకు ఎవరూ సేవ చేయగలరో ఆలోచించి అవినీతికి తావు లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించగలరన్న నమ్మకం ఉన్న వ్యక్తికి మాత్రమే ఓటు వేసి గెలిపించవలసినదిగా వారిని కోరారు. నియోజకవర్గ ప్రజల అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు నేటి వరకు ఏ నాయకుడు నియోజకవర్గంలో ఓజో ఫౌండేషన్ చేసినన్ని సేవలు చేయలేదని భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు ఓజో ఫౌండేషన్ సిద్ధంగా ఉందని రఘు హామీ ఇచ్చారుఅంబేద్కర్ కాలనీ మరియు ఎస్సీ కాలనీ వాసులకు అన్నదాన కార్యక్రమాలకు ఓజో ఫౌండేషన్ ద్వారా 25000/- రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి కుక్కల వెంకన్న,దుర్గా మాత అమ్మ వారి కమిటీ సభ్యులు,కాలనీ వాసులు మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న తెరసా పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్



వెల్జాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 4 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పెద్దూర్ గ్రామంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ. ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్. శ్రీనివాస్ యాదవ్ మండల టీ. ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు. కుమ్మరి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,తిరుపతి రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,మాజీ ఎంపీటీసీ రవి,అంజయ్య గౌడ్,ఉప్ప సర్పంచ్ తిరుపతి,మల్లేష్,సత్యం,స్వామి గౌడ్,పులిజాల వెంకటయ్య గౌడ్ పద్మ రామస్వామి కుమ్మరి సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, జాల జంగయ్య పద్మ ఆంజనేయులు కుమ్మరి రవి తలకొండపల్లి బాల్రాజ్, కుమ్మరి చిరంజీవి ,బాల్రాజ్ గౌడ్ ,,అంబటి వెంకటేష్, వార్డ్ మెంబర్ కుమ్మరి కృష్ణ,మల్లేష్ ,మధు,అంబటి రమేష్ ,జంగయ్య గౌడ్,రాములు,కృష్ణ గౌడ్,లక్ష్మీనారాయణ,యాదగిరి,రాజు భక్తులు,గ్రామస్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038